మహిళా సంఘాలు ప్రణాళికలతో మరింత బలోపేతం కావాలి

సర్ఫ్ అదనపు సీఈవో శ్రీరాములు నాయుడు

విశాలాంధ్ర - పాచిపెంట : మహిళా సంఘాలు బ్యాంకులు నుండి రుణాలను పొంది సంఘాల నుండి రుణాలు పొంది మరింత అభివృద్ధి చెందాలని సర్ఫ్ అదనపు సీఈవో కే శ్రీరాములు నాయుడు మరియు డిఆర్డిఏ పిడి సుధారాణి అన్నారు. మండలంలో గల కర్రివలస పంచాయతీ అమ్మ వలస గిరిజన గ్రామంలో మహిళా సంఘాలతో శనివారం సమావేశం నిర్వహించారు.వార్షిక అప్పులు మరియు జీవనోపదులు ప్రణాళికలును వివరించారు. మహిళా సంఘాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించి రాష్ట్రంలో 1.50 వేలు మంది ఎన్యూమీటర్ లను ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తున్నారనీ అదనపు సీఈవో శ్రీరాములు తెలిపారు.ఈ సర్వే జరుగుతున్న తీరును గంగమ్మ గ్రామ సంఘం పరిధిలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు సభ్యులు ఒక గ్రూపు గా ఏర్పడి ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలు నిర్వహిస్తే, అధిక ఆదాయం వస్తుందని, ఆ విధంగా ఆలోచన చెయ్యాలని తెలిపారు. ప్రస్తుతం స్త్రీ నిధి పథకంలో తీసుకొన్న రుణాలకు రూ 0.90 శాతం వడ్డీ నిర్ణయించగా, ఆ వడ్డీని 0.70 శాతానికి తగ్గించడానికి ప్రణాళికులు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఎక్కువ మంది సభ్యులు స్త్రీ నిధి పథకంలో అప్పులు తీసుకోవాలని, అలాగే మహిళా సంఘాలు సభ్యులు పొదుపు నుండి కూడా అప్పులు తీసుకొని, సంఘం ఆదాయం పెంచాలని కోరారు. గతంలో తీసుకొన్న అప్పులు ఏ జీవనోపాధి కోసం వినియోగించారని సభ్యులను ప్రశ్నించగా, అదే గ్రామానికి చెందిన లక్ష్మీ గణపతి సంఘానికి చెందిన రౌతు లక్ష్మీ గతంలో తీసుకొన్న బ్యాంక్ లింకేజ్ రుణం రూ. 70 వేలు తీసుకున్నామని రోజుకు 10 లీటర్లు పాలు అమ్మగా, నెలకు రూ 12 వేలు ఆదాయం వస్తుందని అదనపు సీఈవో కు తెలియజేశారు. అలగే సర్వే చేస్తున్న ఎన్యుమునీటర్ జట్ల పార్వతి మాట్లాడి సభ్యులకు సర్వే ఏ విధంగా చేస్తున్నావని, ఒక సభ్యురాలు ఆదాయం ఏవిందా లెక్కిస్తున్నారని ప్రశ్నించగా, ప్రస్తుతం వస్తున్నా ఆదాయంలో ఖర్చులు పోనీ వచ్చిన మొత్తాన్ని ఆదాయంగా లెక్కిస్తున్నామని తెలుపగా, అదనపు సీఈవో సంతృప్తి చెందారు. అలాగే మహిళా సంఘాలు సభ్యులు తప్పనిసరిగా ప్రతి నెల సమావేశాల పెట్టుకోవాలని, ఈ ఏడాది నుండి ప్రతి సంఘం ఒక సమావేశం స్థలం నిర్ణయించుకొని, జియో ఫినిషింగ్ చెయ్యాలని, ఇకనుండి ప్రతి సంఘం ఆ స్థలానికి వెళ్ళి సమావేశం పెట్టుకుంటేనే సమావేశం పెట్టినట్లు అవుతుందని తెలియజేశారు. పాడేరు, విశాఖపట్నం జిల్లాలో పర్యటించానని, అమ్మలసలో ఎన్యూమీటర్ లకు ఈ సర్వే పై పూర్తి అవగాహన ఉందని తెలియజేశారు. ఈ సమావేశంలో మన్యం జిల్లా డిఆర్డిఏ పీడీ సుధారాణి, ఇన్ చార్జి ఏసి శివున్నాయుడులు పి.రామకృష్ణరావు, కె. భాస్కరరావు పాల్గొన్నారు.

పలు పాఠశాలలలో చేర్పులను పరిశీలించిన డిఈఓ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని లచ్చయ్యపేట, చినభోగిలిప్రాథమిక పాఠశా లలను, బూర్జ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖధికారి రమజ్యోతి శనివారం సంద ర్శించారు. అవుట్ అఫ్ స్కూల్ చిల్డ్రన్‌ను వెంటనే స్కూల్లో జాయిన్ చేయాలనీ గతంలో ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఓఎస్సీ పిల్లలు స్కూల్‌కి రెగ్యులర్‌గా అటెండ్ అయ్యింది, లేనిది అక్కడ సిబ్బ ందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లా దారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖధి కారులు జి.సూరిదేముడు, ముప్పల వెంకట రమణ, ఆయాస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల సిబ్బంది, సిఆర్పీలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో భాస్కర్ కాలేజీ విజయభేరి

విశాలాంధ్ర - బెలగాం : మార్చి 2025లో జరిగిన ఇంటర్ పరీక్షా ఫలితాలలో భాస్కర్ కాలేజీ విద్యార్థులు మొదటి సంవత్సరం ఎంపిసిలో రెడ్డి వెంకటేశ్ 458/470, పసుపురెడ్డి రోహిత్ 452/470, కిరణం పల్లి గాయిత్రి 450/970, గంగునాయిని ధనలక్ష్మి 448/470, మండంగి గ్రేస్ ఎలిజబెత్ 436/470 మార్కులు రెండవ సంవత్సరం ఫలితాలలో ఎంపిసి విద్యార్థులలో మడక అశోక్ 959/1000, బైపిసిలో మజ్జి లక్ష్మి 936/1000 మార్కులు సాధించి నందుకు కరస్పాండెంట్ బొంతు శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

వివేకవర్ధిని విజయ ప్రభంజనం

విశాలాంధ్ర - సీతానగరం : పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం చినబోగిలి గ్రామంలో ఉన్న వివేకవర్ధిని జూని యర్ కళాశాల ఇంట ర్మీడియట్ మొదటి మరియు ద్వితీయ సంవత్సర ఫలితాల్లో విజయదుందుభి మోగించింది. ఇంటర్మీ డియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపిసిలో చీకటి రిషిత 972/1000 (హాల్ టికెట్ నెం. 2503212249), ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపిసి 431/470 అల్లు యోగేశ్వర్ (హాల్ టికెట్ నెం. 2503112399) మార్కులు సాధించారని వివేకవర్ధిని విద్యాసంస్థల సెక్రెటరీ కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు తెలిపారు. మార్చి 2025 ఇంటర్మీ డియట్ పబ్లిక్ పరీక్షలకు తమ కళాశాల నుంచి హాజరైన విద్యార్థినీ విద్యార్థులంతా మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారని కళాశాల ఉత్తీర్ణత శాతం 96% అని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : ప్రజా సమస్యల పరిష్కార ధ్యే యంగా కూటమి ప్రభు త్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీ శ్వరి అన్నారు. శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయం గుమ్మలక్ష్మీపురంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు మంచి స్పందన కనిపించింది. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వచ్చి వినతులను సమ ర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఆలకించి సంబంధిత అధి కారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.

గిరి గ్రామాలకు బస్సు సర్వీసులు నడపాలి

ఏపీఎస్ఆర్టీసీ ఈడీకి సీపీఐ వినతి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లా కేంద్రమైన పార్వతీపురం నుంచి గిరిజన గ్రామాలకు లింకు కలుపుతూ బస్సు సర్వీసులు పెంచాలని కోరుతూ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, గరుగుబిల్లి సూరయ్య, ఏపీఎస్ఆర్టీసీ ఈడీకి పోస్టల్ ద్వారా వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాలకు, పెద్ద గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాల న్నారు.జిల్లాలో ఎక్కువ ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం కావడం వలన మారుమూల ప్రాంతాల నుండి బస్సు సౌక ర్యాలు కల్పించేందుకు చొరవ తీసుకోవాల న్నారు. పార్వతీపురం జిల్లా కేంద్రం నుంచి బామినికి, గళావెల్లి గ్రామంనకు పాచిపెంట, రాజాం ప్రాంతాలకు డైరె క్టా బస్సులు నడపాలని పార్వతీ పురం నుండి తాడికొండ వెళ్తున్న బస్సును ఒప్పంగి గ్రామం వరకు పెంచాలని, పార్వతీపురం వయా కిచ్చాడ కురుపాం, పార్వతీపురం నుండి హుస్సేన్ పురం వరకు బస్సులు నడపాలని కోరారు.

ఆర్.కె.కళాశాల ఫలితాల ప్రభంజనం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఇంటర్మీడియట్ బోర్డు శనివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ఫస్ట్ బైపిసిలో స్టేట్ సెకండ్, ఫస్ట్ ఎంపీసీలో స్టేట్ థర్డ్ మార్కులు సాధించి నట్లు పార్వతీపురం పట్టణానికి చెందిన ఆర్కే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.భూపాల్ తెలిపారు. శనివారం ఆయన తమ కళాశాలలో విలేకరులతో మాట్లాడుతూ తమ ఆర్కె జూనియర్ కళాశాలలో ఫస్ట్ బైపీసీలో చదువుతున్న వసంతాడ చాందిని (పార్వతీపురం, వివేకానంద కాలనీ), అనే విద్యార్థిని 440 మార్కులు గాను 435 స్టేట్ సెకండ్ మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ఫస్ట్ ఎంపీసీ చదువుతున్న గెంబలి దీప్తి (లక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలం) 470 మార్కులకు గాను 464 స్టేట్ థర్డ్ మార్కులు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. సెకండ్ ఎంపీసీ చదువుతున్న బల్లా దీపిక (అప్పయ్యపేట, సీతా నగరం మండలం) 1000 మార్కులకు గాను 985 పార్వతీపురం టౌన్ ఫస్ట్ మార్కులు సాధించి నట్లు తెలిపారు. ఆది నుండి తమ కళాశాల విద్యార్థులు స్టేట్, జిల్లా, పట్టణ స్థాయిలో అత్యధిక మార్కులు సాధిస్తున్నారన్నారు. అలాగే ఫస్ట్ ఎంపీసీలో 45 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించా రన్నారు. ఫస్ట్ బైపిసిలో ఆరుగురు విద్యార్థులు 400కు పైగా మార్పులు సాధించా రన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఫలితాలకు కారకులైన అధ్యాపక, అధ్యా పకేతర సిబ్బందిని ఆర్కే జనహిత విద్యాసంస్థల కరెస్పాండెంట్ పూడు రామకృష్ణ, జాయింట్ డైరెక్టర్ పూడు ఆశ అభినందించారు. విజయం సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం అభినందించింది. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర - బెలగాం : చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహన్ రావు సూచించారు. సీతానగరం మండలం బుడ్డిపేట గ్రామంలో టీకా కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. టీకా అర్హుల జాబితాను పరిశీలించి షెడ్యూల్ ప్రకారం సకాలంలో టీకాలు వేయడం జరుగుతుందా అని పిల్లల వయస్సు తేదీలను గమనించారు. వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు. వ్యాక్సిన్ వయల్స్, వివిఎం, ఎఇఎఫ్ఐ కిట్ ను తనిఖీ చేశారు. టీకా వేసిన వివరాలను యూవిన్, ఆర్సిహెచ్ పోర్టల్స్ లో వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం పిల్లల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ నెలా పిల్లల బరువు ఎత్తు నివేదికలు ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఐరన్ సిరప్ ను వారానికి రెండు సార్లు ఒక ఎంఎల్ చొప్పున తప్పనిసరిగా వేయించాలన్నారు. సామ్, మామ్ పిల్లలను గుర్తిస్తే ఎన్ఆర్సిలో చేర్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. వేసవి రీత్యా పిల్లలు డీహైడ్రేషన్ కు గురికాకుండా సిబ్బంది, తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని, ఎప్పటికపుడు నీరు త్రాగించాలని సూచించారు. ఓఆర్ఎస్ లభ్యతపై పరిశీలించారు. వైద్య, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పిల్లల ఆరోగ్యాన్ని తరచుగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం వి. సింహాచలం, ఎంఎల్.హెచ్.వి సంధ్య, అంగన్వాడీ సిబ్బంది సుజాత తదితరులు ఉన్నారు.

ఇంటర్ ఫలితాలలో వాసవి జూనియర్ కళాశాల విజయ దుందుభి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఇంటర్మీడియట్ బోర్డు శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో పట్టణానికి చెందిన వాసవి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు "విజయ దుందుభి" మోగించినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ పి వి కే మణికుమార్ తెలిపారు. తమ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను అత్యధికంగా 983 మార్కులను ఎస్. హర్షిని సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపులో పి సాయి సంపత్ 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు అదే విధంగా మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ (గ్రూపులో1) సిహెచ్ రాకేష్ 2) పీ.పవన్ కుమార్ 3) పి.భరత్ కుమార్లు 470 మార్కులు గాను 462 మార్కులు సాధించి పట్టణంలో అగ్రగామి గా నిలిచారు.ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి గ్రూపులో ఎస్ ప్రమీల 440 మార్కులకు గాను 431 మార్కులు కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.విద్యా సంవత్సరంలో 900 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులు 42 ప్రథమ సంవత్సరములో, 400 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులు 73 మంది ఉన్నారని ఆయన తెలిపారు. ఎప్పటిలాగే తమ కళాశాల విద్యార్థులు అన్నింటా ఉత్తమ ఫలితాలు,అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించి పట్టణంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని ఆయన తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ పి.సరిత అధ్యాపక బృందము అభినందనలు తెలియజేశారు

రేపు అంబేద్కర్ జయంతి సభ

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం గిరిజన సామాజిక భవనంలో ఈ నెల 14వ తేదీన ప్రపంచ మేధావి, విజ్ఞానానికి ప్రతీక, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సభను గిరిజన సంక్షేమ సంఘం, జన విజ్ఞాన వేదిక, సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నాయకులు పాలక రంజిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలో జన విజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ, ఇతర నాయకులు పాల్గొంటారని తెలిపారు.

రహదారుల నిర్మాణంలో నిర్దిష్టమైన విధానం అమలు : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : రహదారుల నిర్మాణంలో నిర్దిష్టమైన విధానాన్ని అనుసరించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ, పిఐయు, రహదారులు భవనాల శాఖ ఇంజ నీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల నిర్మాణానికి ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని కాని ఒక విధానాన్ని అమలు చేయడం లేదని అన్నారు. రహదారుల నిర్మాణాలు డేటా ఉందా ? అని ఆరా తీసారు. వేసిన రోడ్లకే మళ్లీ ప్రతిపాదనలు పంపిస్తున్నారని చెప్పారు. ప్రతీ రోడ్డు చెక్ చేయలేము కదా రహదారుల నిర్మాణానికి ఒక యాప్ తయారు చేసి యాప్లో ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. వంద మీటర్ల రోడ్డు నిర్మించడానికి మండలానికి ఒక రేటు చెల్లిస్తున్నారు ఎందుకని ప్రశ్నించారు. రహదారుల నిర్మాణాపై చెల్లిస్తున్న జిఎస్ టి గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశం ఇంచార్జి ఐటిడి ఏపిఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, పర్చువల్ గా రంపచోడవరం పిఓ కె.సింహ చలం, చింతూరు పిఓ అపూర్వ భరత్, పిఐయు ఇఇ శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణుగోపాల్, జి.డేవిడ్ రాజు, డి.ఇ.లు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దగెడ్డ, కొండవంచుల ప్రధాన రహదారి మరమ్మతులకు కృషి చేయండి

ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని ఎర్రబొమ్మల పంచాయతీలో గత కొన్నేళ్లుగా మరమ్మతులకు గురైన పెద్దగెడ్డ నుంచి సాడిక, ఎర్ర బొమ్మల మీదుగా కొండవంచుల వెళ్లే ప్రధాన రహదారి మరమ్మత్తు పనులకు కృషి చేయాలని ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు సెగ్గె సత్తి బాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మంది రంలో నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజా రాణి ముఖ్య అతిథిగా విచ్చేశారన్నారు. ఈ సందర్భంగా తమ పంచాయతీలో గత కొన్నేళ్లుగా పెద్దగెడ్డ, కొండ వంచుల ప్రధాన రహదారి మరమ్మత్తులకు గురై అద్వాన్నంగా తయారు కావడంతో అటు వైపుగా తిరిగే ఆర్టీసీ సర్వీసును రద్దు చేశారన్నారు. రహదారి అద్వాన్నం కావడం, ఆర్టీసీ సర్వీసును రద్దు చేయడం, రవాణా సదుపాయం లేకపోవడంతో ఈ పంచాయతీలోనే 19 గ్రామాల ప్రజలు ఏ చిన్న సమస్య వచ్చినా మండల కేంద్రానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని సమస్యను పార్లమెంటు సభ్యురాలు తనూజ రాణి దృష్టిలో పెట్టడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన ఆమె సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బీసీ కార్పోరేషన్ ద్వారా 150 మంది మహిళలకు రూ.4 కోట్లు రుణాలు

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : ఆడపిల్లలకు విద్య చాలా అవస రమని, ఆర్థిక అసమానతల్లో తేడాలు లేకుండా ఎదగా లంటే చిన్నతనం నుండే చదువు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి రాబోయే తరానికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. శుక్రవారం స్థానిక ఐటిడిఎలో జరిగిన మీకోసం కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదినం పురస్కరించుకుని బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఈ డబ్ల్యు ఎస్ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కింద 50 శాతం బ్యాంకు రుణము, 50 శాతం ప్రభుత్వం సబ్సిడీతో 150 యూనిట్లకు గాను 150 మంది మహిళా లబ్ది దారులకు నాలుగు కోట్ల రూపాయల చెక్కును కలెక్టర్ అందజేశారు. ఒక లక్ష నుండి రెండు లక్షల వరకులబ్ధి పొందినవారు వంద మంది రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు లబ్ది పొందిన వారు 25 మంది మూడు లక్షల నుండి ఐదు లక్షల మధ్య లబ్ది పొందినవారు 25 మంది ఉన్నారని ఎల్ డి ఎం మాతు నాయుడు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జేసి డా. అభిషేక్ గౌడ, డిఆర్ఓ కె.పద్మలత, ఎల్‌డిఎం మాతునాయుడు, బిసి కార్పోరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర - వై.రామవరం : వై.రామవరం మండలం పి.ఎర్రగొండ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులు శనివారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో తమ ప్రతిభను కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఇంటర్ లో 90 మంది పరీక్షలు రాయగా 66 మంది ఉత్తీర్ణు లై 73.35 శాతం, ద్వితీయ సంవత్సరంలో 69 మంది కి 66 మంది ఉత్తీర్ణు లై 95.65 శాతం ఉత్తీర్ణత లభించిందని ప్రిన్సిపాల్ ఎన్.వసంత కుమారి తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని దూరిపల్లి శర్వాణి శ్రీ సునంద 464 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని కడల హరిచందన సాయి ప్రియ 981 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ శ్రేణి లో నిలిచారనీ తెలిపారు.

బీజేపీ ఆధ్వర్యంలో చురుగ్గా పల్లెకి పోదాం

విశాలాంధ్ర - కొయ్యూరు : పేద ప్రజానీకాన్ని అభివృద్ధి చేయాలని ప్రధాన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తోందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్, ప్రధాన కార్యదర్శులు పద్మరాజు సన్యాసిరావు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పిలుపుమేర పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని చిట్టింపాడు, బట్టపనుకుల పంచాయతీలో శివకుమార్ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి నేత గాదె శ్రీనివాస రావు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలతోను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరుగులు పెట్టిస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు గిరిజనులకు ప్రతి ఒక్కరికి గృహం ఉండాలని సంకల్పంతో పిఎం జన్మన్ పథకంలో భాగంగా ప్రతి ఒక్కరికి గృహాలను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాల్లో పార్టీ నేతలు వనముల మల్లేష్, స్వామి నాయుడు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తల గురించి బ్యానర్లు ఏర్పాటు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు వైద్యాధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎండాకాలం వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి బ్యానర్లను మండల అభివృద్ధి కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, అలాగే ప్రతి సబ్ సెంటర్స్ నందు బ్యానర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. వడదెబ్బ బారిన పడకుండా చేయవలసిన పనులు చేయకూడని పనులు గురించి ప్రజలకు వివరించారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 20 నుండి ఎర్ర కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు

విశాలాంధ్ర - కొయ్యూరు : గిరిజన ప్రాంత ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కలపవల్లి భక్తుల కొంగు బంగార మైన శ్రీశ్రీశ్రీ ఎర్ర కొండమ్మ తల్లి జాతర మహోత్సవాలను ఈ నెల 20 నుండి నాలుగు రోజులపాటు నిర్వ హించేందుకు ఆలయ ఉత్సవ కమిటీ నిర్ణయించిందని చైర్మన్ గొడ్డేటి మహేష్ తెలిపారు. మండలంలో శరభన్నపాలెం, నడింపాలెం గ్రామాల మధ్య వెలసిన ఎర్ర కొండమ్మ అమ్మవారి జాతరను ప్రతి ఏడాది నిర్వహించే మాదిరిగానే ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. నాలుగు రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియ జేశారు. ఎర్ర కొండమ్మ జాతర మహెూ త్సవాలను తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించు కోవడం ఆనవా యితీగా వస్తుంది. వేల సంఖ్యలో తరలి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.

మార్కెట్ కమిటీ సభ్యులను సన్మానించిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతా రామరాజు జిల్లా మండలంలోని మార్కెట్ కమిటీ సభ్యులుగా ఇటీవల ఎన్నికైన విఆర్ పురం మండలానికి చెందిన ముత్యాల రామారావు, ఆచంట శ్రీనివాసరావు లను శనివారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ శాలువాలు కప్పి డైరీలను అందజేసి సన్మానించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ ఎదుగుదలకు అనేక అభివృద్ధి కార్య క్రమాల్లో అహర్నిశలు శ్రమించి ఎన్నో పదవులను పొంది పార్టీ ఆదేశించిన మేరకు మార్కెట్ కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం చాలా సంతోషదాయ కమన్నారు. ప్రజా సేవలో నిత్యం ముందుండి రైతాం గానికి కార్మిక వర్గానికి అండదండలుగా వీరి పదవులు వినియోగించాలని పార్టీ అధిష్టానం మేరకు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యుల విధివిధానాలు ముమ్ముందు అభి వృద్ధి బాటలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి బొర్రా నరేష్. ఐటిడిపి కన్వీనర్ ఎం.సిద్దు. బొర్రా నరసింహా రావు. దేవస్థానం చైర్మన్ పి.సుదర్శన్, ఎస్‌డి సర్ఫరాజ్, ఆదినారాయణ మల్లికార్జునరావు, హై స్కూల్ చైర్మన్ ఎం.శంకర్‌రావు, ఎం.వెంకన్న పాల్గొన్నారు.

జి.మాడుగులలో వర్షం

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండలం లోని పలు చోట్ల తేలికపాటి జల్లుల నుంచి మోస్తారు వర్షం కురిసింది. గత మూడు రోజులుగా మండలంలో వాతావరణం పొడిగా ఉండి శనివారం ఒక్కసారిగి వాతావరణం మార్పులు చోటుచేసుకుంది. దీంతో శనివారం జరిగిన పలు ప్రాంతాల శుభాకార్యలకు కాస్త ఇబ్బందులు ఎదురయ్యాయి.

వైద్య సేవలును సద్వినియోగం చేసుకోండి : డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మహేశ్వరరావు

విశాలాంధ్ర - చింతపల్లి : లోతుగడ్డ జంక్షన్ గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన క్లినిక్ లో అందుబాటులోకి వచ్చిన వైద్య సేవలను ఈ ప్రాంతీయులు సద్వినియోగం చేసుకోవాలని స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన విశ్రాంత డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ డి మహేశ్వరరావు అన్నారు. మండలంలోని పెదబరడ పంచాయతీ లోతు గెడ్డ జంక్షన్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈశ్వరి క్లినిక్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ మేరకు స్థానిక ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ గా వైద్య సేవలు అందించి పదోన్నతిపై పశ్చిమగోదావరి జిల్లా భీమవరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా విధులు నిర్వర్తించిన ఆయన 2 నెలలు క్రితం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన స్వగ్రామమైన చింతపల్లి మండలం లబ్బంగి గ్రామంలో నివాసం ఉంటు న్నారు. ఈ క్రమంలో ఆయన ఈ ప్రాంతీ యులకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో చింతపల్లి, నర్సీపట్నం, పాడేరు మూడు రోడ్ల కూడలి అయిన లోతుగెడ్డ జంక్షన్ గ్రామం లో నూతనం గా ఈశ్వరి క్లినిక్ ను ఆయన ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏజెన్సీలో చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలంలోని కోరుకొండ, దారకొండ లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ వైద్యాధికారిగా పనిచేయడం జరిగిందన్నారు. అదే క్రమంలో చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ గా పని చేస్తుండగా పదోన్నతి లభించిందని ఆయన తెలిపారు ఈ క్రమంలో పశ్చిమగోదావరి జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పని చేయడం జరిగిందన్నారు. అనంతరం ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మన్య వాసులకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యం తో ఈ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని. మన్య ప్రాంత ప్రజలు ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులు ఆయనకు బహుమతిని అంద జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి ఇందిర ప్రియాంక,, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, ఫిజియోథెరపిస్ట్ సరోజిని, కంటి వైద్యులు జగన్, వివిధ శాఖల ఉద్యోగులతో పాటు ఏరియా ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, సోమేష్, విజయలక్ష్మి మెడికల్స్, ప్రైవేటు వైద్య అధికారి కే యస్ రాజు, లక్ష్మీ దంపతులు, పాత్రికేయులు ఎస్ వనరాజు, వై ఆనంద్ రాజు, కె అప్పలరాజు, పి రాజబాబు, కె సత్తిబాబు, షేక్ సత్తార్, షేక్ కాసిం వల్లి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో శతశాతం ఫలితాలు సాదించిన కేజీబీవీ

విశాలాంధ్ర - కురుపాం : ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు తమ సత్తా చాటి ఇంటర్మీడియట్‌లో ఉత్తమఫలితాలు సాదించారు. శనివారం ఉదయం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు లో కురుపాం కస్తూరిబా బాలికల కళాశాల విద్యార్థులు మంచి మార్కులు తో శతశాతం ఉత్తీర్ణత సాదించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ డి.మల్లిక (959/1000) మొదటి సంవత్సరం వి.కీర్తిప్రియా (454/470) సాదించారు. అలాగే ఎపి మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరం 98 మంది పరీక్షలు వ్రాయగా 93 మంది, ద్వితీయ సంవత్సరం 51 మందికి 49 మంది ఉత్తీర్ణత సాదించగా ద్వితీయ ఇంటర్ పి.జోషిత (969/1000) మొదటి ఇంటర్లో ఎస్. శ్రీ లేఖ (457/470)మార్కులు సాదించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శ్రావణి(932/1000,) శాంతి (922/1000) దీక్షిత(910/1000) మార్కులు తో ఉత్తీర్ణత పొందారు.

చిన్న అక్రమ నిర్మాణాలు కూల్చే అధికారులు పెద్ద నిర్మాణాలు కూల్చలేరా....?

విశాలాంధ్ర - పాడేరు : అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ కు గురై అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వాటిపై రెవెన్యూ పంచాయతీ అధికారులు శ్రద్ధ చూపడం లేదని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. పేద ,మధ్య తరగతి కుటుంబాలు నిర్మాణాలు చేపడితే ఆగమేఘాలుగా రెవెన్యూ పంచాయతీ అధికారులు కూల్చేస్తారే ..? ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి పెద్ద పెద్ద నిర్మాణాలు చేస్తుంటే దా నికి రెవెన్యూ ,పంచాయతీ అధికారులు, రాజకీయ నాయకులు ,అలాగే పత్రిక విలేకరులు కొంతమంది సహకారంతో అందిన కాడికి దోచుకోవడం ఎంతవరకు న్యాయమని...?గిరిజన చట్టాలు హక్కు లు కాలరాయడ మెంటని గిరిజన మేధావులు, గిరిజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాడేరు తాసిల్దార్ స్థానికులు కావడంతో మొగమటం ఎక్కువై, దానికి తోడు రాజకీయ పలుకుబడి ఉన్న వాళ్ళు కావడం వల్ల ఆడిందే ఆట పాడిందే పాటగా ప్రస్తుతం పాడేరు జిల్లా కేంద్రంలో వుంది . స్వయానా ఇదే అంశంపై స్థానిక తహశీల్దార్ ని పాడేరు పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించినప్పటికీ దానిపై కనీస దృష్టి సారించకపోవడం చాలా విడ్డూరంగ ఉందనీ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనేతరుడు పాత ఇంటి స్థలంలో భవనంలో నిర్మాణం చేపడితే తప్పు కాదని తహశీల్దార్ చెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. దీంతో తహశీల్దార్ పై విమర్శలకు తావిస్తుంది. 1/70 భూ బదలింపు చట్టం గిరిజనేతరులు 5 షెడ్యూల్

ప్రాంతంలో శాశ్వత గృహాలు షాపులు రెస్టారెంట్లు తదితర వాటివి నిర్మాణాలు చేపట్టరాదని చేపడుతుంటే ఓ గిరిజన తాసిల్దార్ అయ్యుండి గిరిజనేతరులకు కొమ్ముకాస్తూ వత్తాసు పలకడం విడ్డూరంగా ఉంది. ఏదేమైనా ఇటువంటి తాసిల్దారుల వల్ల గిరిజన ప్రాంత హక్కులు చట్టాలు తుంగలో తొక్కే పరిస్థితి నేడు నెలకొంది. రాజకీయ నాయకులు, అధికారులు పత్రిక మిత్రులు గిరిజనేతరులు నిర్మించుకునే గృహాలకు బినామీలుగా వ్యవహరిస్తూ గిరిజన ప్రాంతాన్ని అన్యాక్రాంతం చేయాలని చూస్తున్నారనీ విమర్శలు లేకపోలేదు. అలాగే పత్రికల్లో కథనాలు వస్తే ఆగమేఘాలుగా వెళ్లి సెటిల్మెంట్ రాజా సెటిల్మెంట్ అన్నట్లుగా ఉంది ఇచ్చింది చాలాదన్నట్టు పత్రికలో కథనాలు వచ్చాయి మళ్లీ సెటిల్మెంట్ చేయండి అంటూ మామూలు వసూలు చేయడం ఆనవాయితీగా మారిపోతుందని చెప్పక తప్పడం లేదు. అయితే పాడేరు పట్టణంలో ఓ గిరిజనేతరుడు ఇల్లు నిర్మించుకుంటే అటు రెవెన్యూ పంచాయతీ అధికారులతో పాటు పీసా కమిటీ ఇటు కొంతమంది యూట్యూబ్ చానల్స్,పిడిఎఫ్ పేపర్లల్లో పనిచేస్తున్న కొంతమంది విలేకరులు మాకు ఇవ్వాల్సిన మామూలు ఇవ్వకపోతే పేపర్ టీవీలో ప్రచురించి నువ్వు నిర్మించే గృహం ఆగిపోయేటట్లు చేస్తాం అంటూ భయభ్రాంతులను గురి చేస్తూ అటు ఎమ్మార్వోలకి ఇటు పంచాయతీ అధికారులకు విలేకరులకు కొన్ని సంఘాల పేర్లు చెబుతూ దండుకోవడం మొదలుపెట్టారు. ఇదంతా పోలీస్ అధికారుల వద్ద సమాచారం ఉన్నప్పటికీ ఇలాంటి చర్యాలకు పాల్పడుతున్న వారికి చర్యలు తీసుకోవడంలో పోలీసు అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని గిరిజన మేధావి వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అలాగే చిన్న చిన్న వాటికి కూల్చే శ్రద్ధ పెద్ద పెద్ద ఆక్రమ నిర్మాణాలపై ఎందుకు అధికారులు శ్రద్ధ చూపడం లేదని విమర్శలు తావిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు దృష్టి పెట్టి ఎల్ టి ఆర్ కేసులతో పాటు ప్రభుత్వ స్థలాల్లో అలాగే గిరిజనేతరులు శాశ్వత గృహాలు నిర్మించుకున్న వాటిని కూల్చివేయాలని పలు ప్రజా సంఘాలు గిరిజన మేధావులు గిరిజనులు కోరుతున్నారు. అటుగా జిల్లా అధికారులు కూల్చితారో వారినే సహకరించి ఐదవ షెడ్యూల్‌కి ప్రాంతంలో 1/70 భూ బదలైంపు చట్టం ని తుంగలో తొక్కుతారో వేచి చూద్దాం మరి.

చినమేరంగి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలో చినమేరంగిలో ఉన్న ఏకైక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో రెండవ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ సవరపు రమణ తెలిపారు. ఈ సంవత్సరం జనరల్‌లో ఎంపిసి గ్రూపులో 31 మంది హాజరవ్వగా 31 మంది పాసయ్యారని ఇందులో చినమేరంగి గ్రామానికి చెందిన కె. మణిదీప్ 470 మార్కులకు గాను 443 మార్కులు సాధించారని అలాగే బైపిసి లో 30 మంది పరీక్షకు హాజరుకాగా 30 మంది పాసయ్యారని తెలిపారు. వీరిలో జె.శిరీష 440 మార్కులకు గాను 413 మార్కులు సాధించిందని సిఈసి గ్రూపులో 16 మంది హాజరైతే 15 మంది పాసయ్యారని 93.75% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరిలో 500 మార్కులకు గాను 391 మార్కులు పి. లహరి టాపర్‌గా హెచ్ఈసి గ్రూపులో 10 మంది హాజరవ్వగా తొమ్మిది మంది ఉత్తీర్ణులయ్యారని వీరిలో కొమ్మాజీ చంద్రశేఖర్ 500 మార్కులకు 359 మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్లో ఎంపీసీ గ్రూపులో 18 మందికి 16 మంది ఉత్తీర్ణులయ్యారని వీరిలో బి.భవ్య 885/1000 మార్కులతో కళాశాల టాపర్ గా నిలిచిందని, బైపీసీలో 21 మందికి 21 మంది పాసయ్యారని వీరిలో పడాల జనప్రియ 927/1000 టాపర్‌గా నిలిచిందని సీఈసీ లో 11 మందికి 10 మంది పాసయ్యారని హెచ్ఈసిలో ఏడు మందికి ఏడుగురు పాసయ్యారని తెలిపారు. ఒకేషనల్ విషయానికి వస్తే ప్రథమ సంవత్సరం ఒకేషనల్ గ్రూపులో ఫిషరీస్ లో 17 మందికి 16 మంది పాస్ అవ్వగా వీరిలో పి.వంశీకృష్ణ 436 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని, సిఈటిలో 19 మందికి 16 మంది పాస్ అవ్వగా వీరిలో 427 మార్కులు సాధించిన వి.తరుణ్ టాపర్ గా నిలిచారని, ఎంఎటీలో 21 మందికి 20 మంది పాసవగా వీరిలో పి. కిషోర్ 449 మార్కులతో టాపర్ గా నిలిచారని ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ లో ఫిషరీస్ కు సంబంధించి 19 మందికి 16 మంది సిఈటీలో 22 మందికి 20 మంది ఉత్తీర్ణైనారని తెలిపారు. ఎం ఎటీ 31 మందికి 27 మంది ఉత్తీర్ణులయ్యారని మొత్తంగా చూస్తే మొదటి సంవత్సరంలో జనరల్ లో 97.7% గాను, ద్వితీయ సంవత్సరంలో జనరల్ లో 94.74% గాను ఉత్తీర్ణత సాధించగా మొదటి సంవత్సరం ఒకేషనల్ 91.23% ఉత్తీర్ణత రెండవ సంవత్సరం ఒకేషనల్ లో 87.5% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

కూటమి కుమ్ములాటతో అభివృద్ధికి ఆమడ దూరంగా జిల్లా కేంద్రం పాడేరు..!

అయోమయ స్థితిలో నియోజకవర్గ కూటమి కార్యకర్తలు

విశాలాంధ్ర - పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు నియోజక వర్గంలో కనీస మౌలిక సదుపాయాలకు కూడా నోచుకోవడం లేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. నియోజక వర్గంలో అనేక ప్రాంతాలు పర్యటకంగా అభివృద్ధి చేయాల్సి ఉన్నప్పటికీ అటుగా రాష్ట్ర పర్యాటక సభ్యులు కిల్లు వెంకట రమేష్ నాయుడు దృష్టి సాధించకపోవడంతో వర్యటక ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోక ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలకు పర్యటకా రంగంలో ముందంజలో తీర్చి దిద్దడానికి అవకాశాలు ఉన్నప్పటికీ దానిపై దృష్టి పెట్టడం లేదు. ట్రైకర్ రాష్ట్ర సభ్యులు కూడా కృష్ణారావు ట్రైకర్ రుణాలు పంపిణీ పై సరిగా దృష్టి సారించకపోవడంతో యువత అంతా ఏ ఉపాధి లేక వలసలు పోతున్న పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలో ఒకవైపు పర్యటక శాఖ సభ్యులు, మరోవైపు రాష్ట్ర ట్రాకర్ సభ్యులు ఉండి ప్రజలకు ఎటువంటి అవకాశాలు కల్పించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ ప్రజలకి ప్రభుత్వము నుంచి వచ్చే పథకాలు అందేలా కృషి చేస్తూ, కూటమి పార్టీలో ఉన్న నాయకులను కార్యకర్తలను ఒక గాడిలో పెట్టడంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి, అలాగే జనసేన పార్టీ ఇన్చార్జి వంపురు గంగులయ్య, బిజెపి పార్టీలో ఉన్న ఇన్చార్జి ఉమామహేశ్వరరావు తదితర నాయకులందరూ విఫలమయ్యారు అన్నది స్పష్టంగా కనిపిస్తోంది. కార్యకర్తలతో పాటు ప్రజలకు అందిస్తున్నటువంటి సంక్షేమం అభివృద్ధిని కూడా కూటమి ప్రభుత్వం నుండి అడిగి తేలేని స్థితిలో నాయకులు ఉన్నారని ఆయా పార్టీలోని దిగివస్థాయి నాయకులు విమర్శిస్తున్నారు. కూటమి పార్టీలో ఉన్న నాయకులలోని సమన్వయం లోపం స్పష్టంగా కనిపిస్తుంది. నాయకుల్లోనే సమన్వయం లేనప్పుడు కార్యకర్తలను ప్రజలను ఏ రకమైన మేలు చేయగలరనే వాదన నెలకొంది. ఏది ఏమైనా ఒకవైపు నియోజకవర్గ అభివృద్ధి జరగలేదని విమ ర్శలు, మిత్రపక్షా పార్టీలతో పాటు ప్రజల నుంచి కూడా వస్తున్నాయి వస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో గత వైసిపి ప్రభుత్వం జిల్లా మాత్రమే పేరు పెట్టి కనీస మౌలిక సదుపాయాలు కల్పనలు పూర్తిగా వదిలేసింది. అది కూటమి ప్రభుత్వం పూరిస్తుంది అనుకుంటే కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులు వారి పదవులు, వారికున్న సంపాదన కాపాడుకోవడం కోసమే తప్ప నియోజక వర్గం జిల్లా కేంద్రంలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడము, నియోజక వర్గంలోని యువతకు ట్రైకర్ రుణాల కల్పించడంతో పాటు, నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు నాయకులను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమం వైపు మక్కువ చూపించాలని గిరిజన సంఘాలు, గిరిజన ప్రజా సంఘాల నేతలు, ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా నాయకులు పనిచేస్తారో.. ఎప్పటిలాగే స్వప్రయోజనాల కోసం పాటుపడతారో.. వేచి చూడాల్సి ఉంది.

పచ్చ పచ్చగా మన్యం వరి సాగు చూడ ముచ్చటగా దృశ్యాలు

విశాలాంధ్ర - జి.మాడుగుల : జిల్లాలో ఇటీవల కురుస్తున్న విశాలమైన వర్షాలకు మన్యం వ్యాప్తంగా పంట పొలాలు ఎటు చూసిన పచ్చని దృశ్యాలతో కనువిందు చేస్తోంది. ఈ చిత్రంలోని పంట పొలాలు సింగర్భ పంచాయతీ ఊబగరువు గ్రామంలోనిది.

ఇంటర్మీడియట్ ఫలితాలలో టాపర్‌గా నజీర్ భాషా

ఏపీఆర్ కళాశాల ప్రధానాచార్యులు రామేశ్వరం

విశాలాంధ్ర - చింతపల్లి : శనివారం విడుదలైన ఇంటర్మీ డియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక ఏపీఆర్ కళాశాలకు సంబంధించి ద్వితీయ సంవత్సరం విద్యార్థి, స్థానిక తెదేపా నాయకుడు, దివంగత షేక్ నాజర్ వల్లి మనుమడు షేక్ నజీర్ భాషా 1000 మార్కులకు గాను 914 మార్కులు సాధించి టాపర్ గా నిలిచినట్లు ఆ కళాశాల ప్రధానాచార్యుడు రామేశ్వరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 149 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 145 మంది ఉత్తీర్ణులు అయ్యారని, వారిలో షేక్ నజీర్ భాషా 914 మార్కులతో టాపర్‌గా నిలిచాడన్నారు. అదే క్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు 156 మంది పరీక్షలకు హాజరు కాగా 126 మంది ఉత్తీర్ణులు అయ్యారని, 422 మార్కులతో పాంగి ఇస్సాకు టాపర్ గా నిలిచాడని షేక్ నజీర్ భాషా కు 97.32%, పాంగి ఇస్సాకు 81 శాతం మార్కులతో కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని, వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్థులు విద్యా ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - సాలూరు : మండలంలో మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ పర్యటించారు.మామిడిపల్లి పిహెచ్సీని సందర్శించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు ఆదేశించారు.ఆసుపత్రిలలో ఉన్న సమస్యలను పరిశీలించి, వాటిని పరిష్కరించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.అనంతరం తోణాం లో ఉన్న జీడిపిక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. జీడిపిక్కల కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ మరింత పారదర్శకంగా నిర్వహించి ప్రాసెసింగ్ చేసి అధిక లాభాలు ఆర్జించేలా రైతులను పోత్సహించాలన్నారు.శిఖపరువు లో ఉన్న వాటర్‌ఫాల్ ను సందర్శించారు. కాసేపు అందాలను వీక్షించి సేదతీరారు. పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

అతివేగం, గంజాయి రవాణా, నక్సల్స్ కార్యకలాపాలపై 'నిఘానేత్రం'

విశాలాంధ్ర - చింతపల్లి : నూతన వాహన చట్టాన్ని అతిక్రమించిన వాహన దారులపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకట రమణ అన్నారు. స్థానిక ఏఎస్‌పి నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు సీఐ ఎం.వినోద్ బాబు సూచనలతో శనివారం స్థానిక టీ జంక్షన్ లో సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి ఆయన వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నూతన వాహన చట్టం ప్రకారం వాహనదారులందరూ విధిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అదే క్రమంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు పరిమితికి మించిన వేగంతో ప్రయాణిస్తున్నారని, దీనివలన అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అటువంటి వాటిని నివారించేందుకు వేగ నియంత్రణ ముఖ్యమన్నారు. అదే క్రమంలో అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్ళరాదని, గంజాయి సాగు, అక్రమ రవాణా, నక్సల్ కదలికలపై నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమంలో భాగంగా అనుమానిత వాహనాలను ఆపి సోదాలు చేయడంతో పాటు, వాహనదారులు, ప్రయాణికులకు నూతన వాహన చట్టం పై అవగాహన కల్పించారు."గంజాయి రవాణా, నక్సల్ కార్యకలాపాలను నియంత్రించడానికి పోలిస్ శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు. టీ జంక్షన్ తో పాటు అంతర్ల ప్రధాన రహదారిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనుమానితులను గుర్తించడంతో పాటు, సామాన్య ప్రజలకు కూడా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. నిషేధిత పదార్థాల రవాణా చట్టవిరుద్ధమని, దానికి సంబంధించిన శిక్షల గురించి వివరించారు. నక్సల్ కదలికలపై పోలీసు శాఖ నిఘా నేత్రం పనిచేస్తుందని, శాంతి భద్రత ల పరిరక్షణ కోసం పోలీస్ యంత్రాంగం 24 లి 7 పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ నెలలో జరగబోవు పాడేరు మోదకొండమ్మ, చింతపల్లి ముత్యాలమ్మ జాతర మహోత్సవాలలో భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలచకుండా ముందస్తు చర్యలలో భాగంగా వాహన తనిఖీలు నిర్వహిస్తూ అనుమానితులను ప్రశ్నిస్తూ, ముఖ్య కూడళ్లలో ప్రతిరోజు పహారా కాస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏపీఎస్పీ, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

నవధాన్యాలు సాగు భూమిలో పోషకాలు బాగు

విశాలాంధ్ర - పార్వతీపురం : మక్కువ మండలం దుగ్గేరు యూనిట్ పనసభద్ర గ్రామంలో ఈరోజు నవధాన్యాలు సాగు -నెలతల్లికి బాగు కార్య క్రమంలో భాగంగా జిల్లా ప్రాజెక్ట్ అధికారి పి. షణ్ముఖ రాజు అదేశాల మేరకు నవధాన్య విత్తనాలు సేకరించడం జరిగింది. యూనిట్ ఇంచార్జి ఊర్లక నాగార్జున మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో మొదటి ఘట్టమని, నవ ధాన్యాలతోనే ప్రకృతి వ్యవసాయం మొదలవుతుందని అన్నారు. నవధాన్యాలు ఖరీఫ్ లో సీజన్లో తొలకరి వర్షాలు పడే ముందువేసుకునే విధానమని తెలియజేసారు. కేదర్ తమ సొంత పొలాలలో ఇరవై ఐదు కేజీలు, ముప్పై రకాలు విత్తనాలు వేసుకోవాలని సూచించారు. ఈ నవధాన్యాలు వేయడం వల్ల వివిధ రకాల మొక్కల నుండి వివిధ రకాల పోషకాలు మొక్కల వేర్ల ద్వారా విడుదల అవుతాయని, తద్వారా భూసారం పెరుగుతుందని, నీటి నిల్వ, సామర్థ్యం, తేమ పెరిగి, కలుపు నివారిస్తుందని అన్నారు. ఈ నవధాన్యాలు ప్రకృతి వ్యవసాయంలో ఒక సైన్స్ గా గమనించాలని చెప్పారు. ఈ నెల మూడవ వారం నుండి రైతు సేవా కేంద్రాలలో నవధాన్య విత్తనాలు కిట్లు అందుబాటులో ఉంటాయని, యూనిట్ పరిధిలో ఉన్న రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెంటర్ రాయల అయోధ్య, ఫార్మర్ సైంటిస్ట్ గులివిందల అశోక్, ఐసిఆర్పీలు రెడ్డి సుందరరావు, కొండతామర అప్పలరాజు, దీసరి వెంకటరావు, సీదరపు పాపారావు, రైతులు పాల్గొన్నారు.

మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజారాణి ని మండల మహిళా ప్రజా ప్రతి నిధులు వినతులు సమర్పించి విన్న వించారు. తరతరాలుగా మన్య ప్రాంతంలో త్రాగునీటి సమస్యతో పాటు రహదారి రవాణా సౌకర్యాలు లేక మారుమూల ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, గత ప్రభుత్వాలన్నీ మన్య ప్రాంతంపై చిన్నచూపు చూడడం వలన ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరాన ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మండలంలోని అన్ని పంచాయతీలకు త్రాగునీటి కల్పనతో పాటు రహదారి, రవాణా సౌకర్యాల మెరుగుకు తమ వంతు సహాయ, సహకారాలు అందించి ఈ ప్రాంతాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీ తనుజారాణిని మండల ప్రజా ప్రతినిధులు వినతుల రూపంలో కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైస్ ఎంపీపీ గోపీనాయక శారద, ఎంపీటీసీలు దాసరి ధారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, జర్తా రూతు, పార్వతి, రాజులమ్మ, సోనీ, మచ్చమ్మ, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైకుంఠగిరి ధర్మకర్త కర్రి సముద్రారెడ్డికి కేం బ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర - అనంత గిరి : ప్రతి సంవత్సరం భారత దేశంలో వివిధ రంగాలలో ప్రతిభ కన బరిచి విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు ఇచ్చే గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ఆధ్యాత్మిక రంగంలో కాశీపట్నంలో వైకుంటగిరి అనంత వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించిన కర్రీ సముద్రా రెడ్డికి ఈరోజు ఢిల్లీలో ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గాన హై కమిషనర్ లూయిస్ ఓబంగ్ మరియు పాలస్తీనా ఎంబసీ కౌన్సిలర్ భాష్యం ఎఫ్ హిల్స్ మరియు బాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ మాట్లాడుతూ ఇలాంటి విశిష్ట అవార్డులు ఇవ్వడం భవిష్యత్తు తరాలకి మరింత స్ఫూర్తి నిస్తుందని ఆయా రంగాలలో ఈ దేశానికి సేవలందించడం హర్షినియమని ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి సమాజాభివృద్ధికి తోడ్పడాలని విద్య వైజ్ఞానిక పారిశ్రామిక రంగాలలో యువతని అభివృద్ధి చేసేందుకు వీరందరూ తోడ్పడాలని ముఖ్యంగా సుమారు నాలుగువేల అడుగుల ఎత్తున కొండపైన వైకుంటగిరి లాంటి పెద్ద క్షేత్రాన్ని నిర్మించడం ఈ దేశంలో ఎన్నో ఆధ్యాత్మిక సంస్థలకి ఒక దారి చూపడం అవుతుందని పలువురు వక్తలు కొనియాడారు.ఈ కార్య క్రమంలో ఉండే గ్రూప్ వైస్ ప్రెసిడెంట్. యుఎన్ మాలిక్ కొంతమంది ఐఏఎస్లు ఎన్నో యూనివర్సిటీకి సంబంధించిన సీఈవోలు వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సేవాశ్రీ పురస్కారానికి డా. నగేష్ రెడ్డి ఎంపిక

విశాలాంధ్ర - బెలగాం : సాహితి లహరి మరియు మంచిపల్లి సేవా సంస్థ పార్వతీ పురం వారు నిర్వహించే మంచిపల్లి సత్యవతి స్మారక జాతీయ బాల సాహిత్య పురస్కార ప్రధానోత్సవం కార్య క్రమం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఎ. శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా రేపు పార్వతీ పురం సూర్యపీతంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రముఖ రంగాల్లో సేవలందించే ప్రముఖులకు పుర స్కా రాలు అందించే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉత్తమ నేత్ర వైద్య సేవలు అందిస్తున్న నేత్ర వైద్య అధికారి డా. జీరు నగేష్ రెడ్డికి సేవాశ్రీ పుర స్కారంకి ఎంపిక అయినట్లు సంస్థ వ్యవస్థాపకులు డా.మంచిపల్లి శ్రీరాములు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో వేదాంత విజయ విహారం

విశాలాంధ్ర - బెలగాం : ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో స్థానిక వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి చాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో సిహెచ్ జోత్స్న 979/1000, బైపీసీలో ఎల్ హారిక 974/1000, మొదటి సంవత్సరం ఎంపీసీలో ఆర్ జస్వంత్ కుమార్ 461/470 రెండవ సంవత్సరం బైపీసీలో కే శ్రీకాంత్ 425/440 విజయ దుందుభిని మోగించగా రెండవ సంవత్సరంలో 47 మంది విద్యార్థులు 900 మార్కులు పైగా మొదటి సంవత్సరంలో 63 మంది విద్యార్థులు 900 మార్కులు పైగా సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఇంటర్‌లో సత్తా చాటిన రిషిత.. అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - అరకులోయ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉదయం 11 గంటలకు విడుదల చేసిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో డుంబ్రిగుడ మండలం పాడి గ్రామానికి చెందిన బలోర్ద రిషిత సత్తా చాటింది. ఇంటర్ ప్రథమ సంవత్సరంబైపిసి విద్య నభ్యసిస్తున్న రిషిత మొత్తం 440 మార్కులకు గాను 423 సాధించి ప్రతిభ కనబరిచింది. పదవ తరగతి అరకులోయ సెయింట్ జోసెఫ్ కాన్వెంట్‌లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులు అయింది. ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించడం కోసం విజయవాడ లోని ఓ ప్రభుత్వ కళాశాలలో చేరింది.ఇంటర్లో చేరినప్పటి నుండి మంచి మార్కులే లక్ష్యంగా విద్యను అభ్యసిస్తూ వచ్చింది. ఇటీవల పరీక్షలు ముగిసిన తర్వాత తాను ఫస్ట్ క్లాస్‌లో పాస్ అవుతానని తల్లిదండ్రులకు తెలియజేసింది.దీంతో తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ తమ పాప మంచి ర్యాంక్ సాధించాలని కోరుకున్నారు. తల్లిదండ్రులు కోరుకున్న విధంగానే ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో రిషిత మంచి మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు ఆనందానికి తమ పాప పట్టుదల కృషి వలనే ప్రథమ సంవత్సరం ఫలితాలలో మంచి మార్కులు సాధించిందని తల్లిదండ్రులు లక్ష్మణ్, కాంతమ్మ సంతోషం వ్యక్తం చేశారు. రిషిత ఇన్ని మార్కులు సాధించిందని ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కూడా మంచి మార్కులు సాధించి ఫస్ట్ ర్యాంకు పొందాలని బంధువులు, సహచరులు, ఆకాంక్షిస్తున్నారు.

సింగిల్ సెక్షన్ ఓపి స్టాఫ్ నర్సులే అక్కడ డాక్టర్లు

విశాలాంధ్ర - హుకుంపేట : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండవ శనివారం సెలవు దినం కావడంతో సింగిల్ సెక్షన్ ఓపి స్టాఫ్ నర్సు లే డాక్టర్ అవతారం ఎత్తాల్సిన పరిస్థి తి శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పడింది. వైద్య సేవలు చూసేందుకు ఇద్దరు డాక్టర్లు సాయి మోహన్ రెడ్డి, సౌజన్యా ఉన్నారు. అయితే శనివారం ఇద్దరు వైద్యాధి కారులు లేక కాలి కుర్చీలు దర్శనమి చ్చాయి.వారవుసంత లోనే అత్య అధికంగా రోగులు తండోపతండా లుగా వస్తుంటారు. క్రిటికల్లైనా పరిస్థితులు దీర్ఘకాలిక రోగులు, అధిక సమస్యల తో ఉన్న రోగులను వైద్యాధికారి పూర్తిగా వైద్య సేవలు అందించాలి. రోగులకు సేవలు అం దించే ఇద్దరు వైద్యాధి కారులు లేక పోవడంతో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని పలువురు రోగులు వాపోయారు.స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14 సచి వాలయాలు 37,900 జనాభా కలిగి నిత్యం రోగులతో అత్యవసరం కేసులు నమోదు అవుతుం టాయి. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న పక్క మండలం హెడ్ క్వార్టర్ లోనే వైద్యులు లేకపోతె మారుమూ ల పి హెచ్‌సిలు సంగతి ఎలా ఉం టుందని దీన్నిబట్టి చూస్తే అర్థమవు తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య శాఖకు పెద్దపీట వేస్తుందని ప్రకటనలే మాత్రమే కానీ క్రింది స్థాయిలో అమలు కావటం లేదని విమర్శనలు వినిపిస్తున్నాయి. అర కోర సిబ్బందిలతో వైద్య సేవలు రెండో శనివారం వస్తే చాలు ఇద్దరు వైద్యులు కూడా అందుబా టులో ఉండరు. విధులకు దుమ్మా కొడుతున్న వైద్యాధి కారు లపై చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందిం చాలని పలువురు కోరుతున్నారు. ఎమర్జెన్సీ కేసులు వస్తే స్టాఫ్ నర్స్ లే చూసి పాడేరు జిల్లా కేంద్రానికి రిఫర్ చేయడం ఇది తరచూ జరు గుతున్న ప్రక్రియ మండల కేంద్రంలో శనివారం పూట మారుమూల ప్రాం తాల నుంచి సంతకు వచ్చి వైద్యం చేయించుకోవడానికి అధిక సంఖ్య లో వస్తున్న తరుణంలో ఇద్దరు వైద్యులు మార్నింగ్ సెక్షన్ లో కూడా అందుబాటులో లేకపోవడంతో రోగులు తప్పని పరిస్థితులు నర్సు లు ద్వారా వైద్య సేవలు పొందుకొని వెళ్ళిపోయారు. రెండో శనివారం సెలవు దినం ను హాజరుకాని వైద్యా ధికారుల పైన చర్యలు తీసుకోవాల ని ప్రజాసంఘాలు, రాజకీయ నాయ కులు రోగులు డిమాండ్ చేస్తున్నా రు. ఇప్పటికైనా జిల్లా స్థాయి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పీహెచ్ పై దృష్టి పెట్టి విధులకు హాజరుకాని వైద్యాలకు చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని వారు కోరుతున్నారు. ఈ విష యంపై ఎడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్, తుడుము ప్రతాప్ ను వివరణ కోరగా వైద్యాధి కారులు సమయం పాలనా తప్పనిసరిగా పాటించాలని అత్య అవసర సమయాలలో ఇద్దరు వైద్యాధికారులలో ఒక్కరు అయినా తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు విధులు నిర్వహించాలని విధులకు దుమ్మా కోటే వైద్యాధికారుల పై శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఇంటర్ ఫలితాల్లో జిల్లాకు ప్రథమ స్థానం

అధికారులను అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం/ పార్వతీపురం టౌన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ మొదటి మరియు ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షల ఫలితాలు శనివారం విడుదలైన సంగతి విదితమే. ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో మొదటి సంవత్సరం జనరల్ మరియు ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. అన్ని మేనేజిమెంట్స్ కు సంబంధించి మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో జిల్లాకు ఆరవ స్థానం, ద్వితీయ సం.రం జనరల్ విభాగంలో జిల్లాకు ఏడవ స్థానం రావడం పట్ల ఇంటర్మీడియట్ అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంత మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో వచ్చే విద్యా సం.రంలో కూడా మంచి ప్రతిభను కనబరచి, ఉత్తమ ఫలితాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

20 లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్ట్

ఎస్ఐ నారాయణరావు

విశాలాంధ్ర - కురుపాం : అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 20 లీటర్ల నాటుసారాతో వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ పి.నారాయణ రావు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కురుపాం నుండి శివన్నపేట వైపు వెళ్ళుటకు వస్తున్నా ఆటో ఆపి తనిఖీ చేయగా ఆటో లో ఒక నల్లని ప్లాస్టిక్ క్యాన్ 20 లీటర్లు నాటు సారా కలిగి ఉండటం గుర్తించి అనంతరం ఆటో డ్రైవర్ పట్ల సింగి బలరాము ఏ అజిత్, (20,) , కొందు కుప్ప గ్రామం గుమలక్ష్మీ పురం వ్యక్తిని అదుపు లోకి తీసుకొని తనపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించామని తెలిపారు.

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా ప్రభంజనం

సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు.....

రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధమ స్థానంలో నిలిచిన జిల్లా.....

విశాలాంధ్ర - పార్వతీపురం : మూడేళ్ల క్రితం ఏర్పడిన పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యా పరిమళాలు విరబూస్తున్నాయి. విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అనూహ్య ఫలితాలు నమోదయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలోనూ 70%, ద్వితీయ సంవత్సరంలో 81% ఫలితాలు నమోదు కావటమే ఇందుకు తార్కాణం. 26 జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాల్లో, పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో నిలదొక్కుకుంది. మునుపటి ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో ఉండగా, గత ఏడాది ఇంటర్మీడియట్ ఒకేషనల్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన విషయం విధితమే. శనివారం విడుదలైన పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు తమ సత్తా నిరూపించాయి. వీటిలో మన్యం జిల్లాలో ఉన్న 14 ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో రికార్డు స్థాయిలో ఫలితాలు నమోదు అయ్యాయి. మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలో అన్ని యాజమాన్యాల పరిధిలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల నుండి ప్రథమ సంవత్సరంకు గాను 8,315 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 6,582 మంది ఉత్తీర్ణులయ్యారు. 79% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరంకుగాను 8,318 మంది విద్యార్థులు హాజరవ్వగా 7,065 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 84.9% ఉత్తీర్ణత నమోదయింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి జిల్లాలో సాధించిన ఈ ఉత్తీర్ణత, రాష్ట్రస్థాయిలో గణాంకాల పరంగా 6వ స్థానంలో,7వ స్థానంలోనూ నిలిచాయి.

వివిధ యాజమాన్యాల పరిధిలో కళాశాలల ఉత్తీర్ణత శాతాలు ఇలా....

ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రథమ సంవత్సరానికి గాను 1937 మంది విద్యార్థులు హాజరు కాగా 1349 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 70 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 1605 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 1294 మంది ఉత్తీర్ణులయ్యారు. 81% ఉత్తీర్ణత నమోదయింది. రాష్ట్రస్థాయి గణాంకాలతో పోల్చితే ప్రభుత్వ జూనియర్ కళాశాలల పరంగా, ఇవే అత్యధికం. హై స్కూల్ ప్లస్ నుండి ప్రథమ సంవత్సరంలో 70 మంది విద్యార్థ హాజరు కాగా 54 మంది ఉత్తీర్ణులయ్యారు. 71.7% ఉత్తీర్ణత నమోదయింది. కేజీబీవీ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 295 మంది విద్యార్థులు హాజరు కాగా, 276 మంది ఉత్తీర్ణులయ్యారు. 93.5% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 244 మంది పరీక్షలు హాజరు కాగా, 237 మంది ఉత్తీర్ణులయ్యారు. 97.1% ఉత్తీర్ణత నమోదయింది. ఎపి మోడల్ జూనియర్ కళాశాలలో ల్లో ప్రథమ సంవత్సరం నుండి 345 మంది హాజరు కాగా 284 మంది ఉత్తీర్ణులయ్యారు. 82.3% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం సంబంధించి 227 మంది హాజరు కాగా 209 మంది ఉత్తీర్ణులయ్యారు. 92 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 286 మంది విద్యార్థులు హాజరు కాగా 264 మంది ఉత్తీర్ణులయ్యారు. 92.3% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం నుండి 220 మంది విద్యార్థులు హాజరుకాగా వీరిలో 212 మంది ఉత్తీర్ణులయ్యారు. 96.3% ఉత్తీర్ణత నమోదయింది. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 947 మంది హాజరు కాగా 920 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 97.1% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం నుండి 941 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 930 మంది ఉత్తీర్ణులయ్యారు. 98.8% ఉత్తీర్ణత నమోదయింది. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 1987 మంది విద్యార్థులు హాజరు కాగా 1372 మంది ఉత్తీర్ణులయ్యారు. 69% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2098 మంది విద్యార్థుల పరీక్షలకు హాజరు 1727 మంది ఉత్తీర్ణులయ్యారు. 82.3% ఉత్తీర్ణత నమోదయింది.

ఒకేషనల్ విభాగంలో ఉత్తీర్ణత శాతం ఇలా.....

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ జూనియర్ కళాశాలలు, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ అనైడెడ్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరానికి సంబంధించి 2,448 మంది విద్యార్థులు హాజరు కాగా, 2,063 మంది ఉత్తీర్ణులయ్యారు. 84.2% ఉత్తీర్ణత నమోదయింది.

ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2,564 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 2,218 మంది ఉత్తీర్ణులయ్యారు. 86.5 % ఉత్తీర్ణత నమోదయింది. ఇదిలా ఉండగా.. సెకండ్ ఇయర్ పరీక్షలకు ప్రైవేట్ గా వివిధ యాజమాన్యాల జూనియర్ కళాశాల నుండి 294 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 163 మంది ఉత్తీర్ణులయ్యారు. 55.4% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సులకు ప్రైవేట్ గా 125 మంది హాజరు కాగా, వీరిలో 75 మంది ఉత్తీర్ణులయ్యారు. 60 శాతం ఉత్తీర్ణత నమోదయింది.

గర్భిణులు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలి : వైద్యాధికారి హిమబిందు

విశాలాంధ్ర - సీలేరు : గర్భిణులు విధిగా ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే.హిమబిందు అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణులు తొమ్మిది నెలల్లో వైద్యుల సూచన మేరకు చింతపల్లి ఏరియా హాస్పిటల్ కి వెళ్లి స్కానింగ్ చేయించు కోవాలన్నారు. స్కానింగ్ చేయించు కోవడం వల్ల ప్రమాదకరమైన ప్రసవాలను ముందుగా గుర్తించవచ్చునన్నారు. గర్భిణులు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటూ పోషకాహారం తీసుకో వాలన్నారు. పురిటినొప్పులు ప్రారంభమైన తరువాత ఆస్పత్రికి తరలించడం కంటే గర్భిణులు ప్రసవ సమయానికి పది రోజులు ముందుగా ఆస్పత్రిలో చేరాలన్నారు. చింతపల్లి, గూడెం కొత్త వీధిలో గర్భిణుల వసతి గృహాలు అందుబాటులో ఉన్నాయని, పురిటి నొప్పులు వచ్చేవరకు ఈ వసతి గృహాల్లో వైద్యుల పర్యవేక్షణలో బస చేయాలన్నారు. గర్భిణులకు వసతి గృహంలో పూర్తి స్థాయి సదుపాయాలు, సౌకర్యాలు అందుబాటులోనున్నాయన్నారు. గర్భిణులు, సహాయకులకు భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి గర్భిణీ వసతి గృహం సేవలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. గఅహాల్లో ప్రసవం పొందడం తల్లి బిడ్డ ఆరోగ్యానికి క్షేమకరం కాదని తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

విశాలాంధ్ర- జి.మాడుగుల : మండలంలోని ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. ఇందుకు సంబంధించి వెలువడిన ఇంటర్ ఫలితాలు మండలం లోని ఇలా ఉన్నాయి. గురుకుల కళాశాలలో ప్రథమ సంవంత్సం విద్యార్థుల్లో 146కు 115 మంది విద్యార్థులు ఉత్తీర్ణతో 78.79 శాతం నమోదైంది. ద్వితీయ సంవంత్సరం విద్యార్థుల్లో 144 మందిలో 131 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 90.97 శాతంగా నిలిచింది. వీరిలో ఇంటర్ ద్వితీయ సంవంత్సరం విద్యార్థి తాంగుల దినేష్ బైపీసీలో 942 మార్కులతో ప్రథమ స్థానం సాధించాడు. కాగా ప్రథమ సంవంత్సరం విద్యార్థి మర్రి ఏబుల్ ఎంపీసీలో 448 మార్కులు సాధించాడు. అలాగే కేజీబీవీలో ఇంటర్ మోదటి సంవంత్సరంలో 38లో 20 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణ చెందారు. ద్వితీయ ంవంత్సరంలో 37మందికి 35 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో రెండవ సంవంత్సరం విద్యార్థిని డి.ప్రమీలరాణి బైపీసీలో 930 మార్కులు సాధించింది. ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవంత్సరంలో 190 మందిలో 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెంది 31 శాతంగా నిలిచి, రెండవ సంవంత్సరంలో 285 మందిలో 105 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 38 శాతంతో సరిపెట్టుకుంది.

టీటీడీ గోమరణాలపై భూమన అసత్య ప్రచారం

మత విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవు : కిడారి శ్రావణ్

విశాలాంధ్ర - అరకులోయ : టీటీడీ గో మరణాలపై వైసీపీ నాయకుడు భూమన కరుణాకర రెడ్డి అసత్య ప్రచారం చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని రాష్ట్ర జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకర రెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజల హృదయాలు గాయపడేలా చేస్తున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. గతంలో వెంకటేశ్వర స్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెర తీసి తన ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రశాంతతకు భంగం వాటిల్లే విధంగా ఆయన దుష్ప్రచారాలకు నడుం బిగించారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన పలికారు. ఇకపై తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే కఠిన చర్యలు తీసుకోక తప్పదని కిడారి శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. టీటీడీపై రోజుకు ఒక తప్పుడు ప్రచారం చేస్తున్నారని కోటి మంది దేవతలతో సమానంగా భక్తుల భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేయడం ఆయనకే చెల్లిందన్నారు. టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు కరుణాకర రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన అన్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయని కరుణాకర రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవస్థమని ఆయన తేల్చి చెప్పారు. వృద్ధాప్యం, డెలివరీ ఇతర అనారోగ్య సమస్యలతో పది ఆవుల వరకు మృత్యువాత పడడం వాస్తమే అన్నారు అంతేతప్ప భూమన ఆరోపించిన విధంగా గోశాలలో ఆవులు చనిపోలేదని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడెక్కడో పాత ఫోటోలను ప్రెస్ మీట్ లో చూపిస్తూ తప్పులు ప్రచారాలకు దిగడం సరికాదన్నారు. గో సంరక్షణ పై టీటీడీ దేవస్థానం ఎప్పుడు పర్యవేక్షణ జరుగుతూనే ఉంటుందని గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగాలు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటున్నారని ఆయన గుర్తు చేస్తారు. గోసాలను సందర్శించిన భక్తులు సైతం గో సంరక్షణపై సంతృప్తి వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయం భూమనకు తెలిసిన దురుద్దేశంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇటువంటివి మానుకోకపోతే భక్తులే తగిన గుణపాఠం చెబుతారని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

బస్సు టైర్ పేలడంతో భయభ్రాంతులకు గురైన ప్రయణీకులు

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం సీలేరు నుండి నర్సీపట్నం వెళుతున్న ఏపీ 31 జెడ్ 0552 నెంబర్ గల ప్యాసంజర్ బస్ మధ్యాహ్నం ఒంటి గంట సమ యంలో దారకొండ గ్రామానికి చేరుకోగానే వెనుక టైర్ పేలి పెద్ద శబ్దం రావడంతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైనట్టు ప్రయాణికులు తెలిపారు. ఆ సమయంలో బసులో సుమారు 40 మంది ప్రయణీకులు ఉన్నారని డ్రైవర్ చాకచక్యంతో బస్సును ప్రక్కన నిలిపి టైర్ మార్చి మళ్ళీ బయలుదేరారు. దారకొండ గ్రామం చేరుకునే సరికి రాయి తగిలి టైర్ పేలినట్టు డ్రైవర్ తెలిపారు.

డీఈఓ మంజుల వీణకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బెలగాం : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రంలో ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం జనరల్ గ్రూపులో పార్వతీపురం మన్యం జిల్లా (ప్రభుత్వ జూనియర్ కళాశాలలో) వచ్చినందుకు గాను డిఐఈఓ డి. మంజుల వీణకు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జంజేటి రామారావు, తెర్లి రవికుమార్, శ్యామలరావు, శర్మ, ప్రసాద్, సత్య నారాయణ, లక్ష్మణరావు, శ్రీధర్, రవిప్రసాద్, రామకృష్ణ, రవి, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిపోయిన గొర్రెల మెట్ట పాఠశాల పైకప్పు

విశాలాంధ్ర - కొయ్యూరు : నాలుగైదు రోజుల నుండి కురుస్తున్న గాలి వర్షాలకు మండలంలో అతి మారుమూల బూదరాళ్ల పంచాయతీ పరిధిలో గల గొర్రెల మెట్ట గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాల పై కప్పు రేకులు కూలిపోయాయని సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ వార్డు మెంబర్ సంజీవ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ముత్యాలమ్మ సంజీవ్ మాట్లాడుతూ కూలిపోయిన పాఠశాల భవనాన్ని సంబంధిత అధికారులు తక్షణమే సందర్శించి పాఠశాల భవనాన్ని పునర్ నిర్మించి విద్యార్థుల కష్టాలను తొలగించాలని వారు కోరారు. లేకుంటే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు తెలిపారు. ఈ పాఠశాల విషయమై తక్షణమే అధికారులు స్పందించాలని వారు సందర్భంగా కోరారు.

వైసీపీ కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసులు పెడితే సహించేది లేదు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : వైసిపి కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసులు పెడితే సహించేది లేదని, అటువంటి వారిపై ప్రైవేటు కేసులు పెట్టేందుకు కూడా వెనుకాడ బోమని మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. శనివారం ఆమె గుమ్మలక్ష్మీ పురం మండలం ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలపై అనవసరంగా కేసులు నమోదు చేసి పోలీస్ స్టేషన్లో చుట్టూ తిప్పడం బాధాకరంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో నాయకులను,కార్యకర్తలను ఇబ్బందికి గురి చేయడం దురదృష్టకరమని అన్నారు. కూటమి నాయకులు ఎటువంటి ఫిర్యాదు లేకుండా ఒక్క ఫోన్ కాల్ తోనే పోలీసులు కేసు కట్టడం బాధాకరమని అన్నారు. గతంలో మేము చాలాసార్లు ఫిర్యాదులు చేశామని కానీ కేసులను నమోదు చేయకుండా పోలీసులు దాచారం చేశారని అన్నారు. తాను గతంలో ఒకసారి ఎమ్మెల్యే గాను మరోసారి డిప్యూటీ సీఎం గారు పనిచేశానని ఎప్పుడో కూడా పనికిమాలిన కేసులను ఎవరిపైనా నమోదు చేయించలేదని అన్నారు. కోపం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో వైసిపి కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం భావ్యం కాదని హెచ్చరించారు. అంతకాకుండా వార్తలు రాసిన మీడియా వాళ్ళను కూడా ఇరికించడం సరికాదని అన్నారు. ఇకనుంచి తానే వాట్సప్ గ్రూపులను కూటమి నాయకులపై పోస్టులు పెడతానని, తనపై ఎటువంటి కేసులు నమోదు చేస్తారో చేసుకోండి అని అన్నారు.కురుపాం ఎమ్మెల్యే వత్తిడితోనే కేసులు పెట్టడం సరికాదని అధికారం ఎప్పుడూ ఒకరి దగ్గరే ఉండదని పదవులు మారుతాయి అని ఆలోచించాలని అన్నారు. ఇక కృపను నియోజక వర్గంలో నా జోలికి వచ్చిన కార్యకర్త జోలికి వచ్చిన ఎవరిని వదలబోమని హెచ్చరించారు. కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వర్ కి మంచి అవకాశం ఓటర్లు ఇచ్చారని దానిని సక్రమంగా వినియోగించు కోవాలని ఇదే అవకాశం గా భావించుకోకూడదని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల కోసం కార్యకర్త కోసం చక్కగా వినియోగించుకోవాలని హితవు పలికారు. గుమ్మ లక్ష్మీపురం మండల కన్వీనర్ పాడి సుధా గతం ఏమిటో తెలుసుకోవాలని అన్నారు. మీ పార్టీ వాళ్లు మిమ్మల్ని తిట్టుకుంటున్నారని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ఇకనుంచి వైసిపి కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తారని అన్నారు. అలాగే శుక్రవారం కురుపు మండలం రాముడు కూడా కేడవై రోడ్డు కూటమి మంత్రి ఎమ్మెల్యే ప్రారంభించారని ఇది తమ ప్రభుత్వం హయాంలో మంజూరు అయిందని గుర్తు చేసుకోవాలని అన్నారు. ఆ రోడ్లకు ఫారెస్ట్ క్లియరెన్స్ కూడా మేమే చేపించామని శంకుస్థాపన కూడా నేనే చేశానని అన్నారు. మేము మంజూరు చేసిన రోడ్లను శంకుస్థాపన చేసిన రోడ్లను మీరు ప్రారంభించడం సిగ్గుచేటని అన్నారు. కష్టం మాదైతే ఫలితం మీదా ఇది సిగ్గుపడాలని అన్నారు. కురుపు నియోజకవర్గంలో 300 కోట్లతో ఐటిడిఏ లో పనులు కోసం నిధులు మంజూరు చేశామని మంత్రి ఎమ్మెల్యేలకు ఈ విషయంపై చాలెంజ్ విసురుతున్నానని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు ఏవి చేపట్టలేదని అన్న మేరకు పై విధంగా పుష్పశ్రీవాణి స్పందించారు. మా హయాంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మీరు వస్తే మేమే చూపిస్తామని అన్నారు. మీరు మంజూరు చేసినట్లయితే మీడియాకు ప్రొసీడింగ్స్ చూపించాలని అన్నారు. తన హయాంలో నియోజకవర్గంలో కాసనింగి, కోనగూడ, దొంగిరికెక్కువ తదితర రోడ్లన్నీ మేమే నిధులు మంజూరు చేసామని అన్నారు. మేము వేసిన రోడ్లను మీరు వేశారని చెప్పడం ఎంతవరకు సమంజస్మని దీనిపై సిగ్గుపడాలని అన్నారు. రైతులకు మేలు చేసే విధంగా ప్రస్తుతం రావాలా చుక్క నీరు లేదని రైతులు గగోలు పెడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఓసారి కార్యకర్త గోడు కూడా వినాలని అన్నారు. కార్యకర్తలందరూ మీ గెలుపు కోసం పనిచేస్తే మీరు మంచి బహుమతి ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని ఉందా రాజకీయాలకు మారుపేరు వైసిపి పార్టీ అని అన్నారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని ఉద్దేశించి మీ డిపార్ట్మెంట్ మీద దృష్టి పెట్టండని అనవసర రాజకీయాలకు తావివ్వకూడదని ఇవ్వకూడదని సూచించారు. ఈమె వెంట కురుపాం గుమ్మ లక్ష్మీపురం ఎంపీపీలు శెట్టి పద్మావతి, కె.దీన మయ్య, వైసిపి నాయకులు ఎన్. గోపాల్, సర్పంచులు బి.గౌరీ శంకర్రావు, ఆర్.చైతన్య స్రవంతి, పలువురు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో మక్కువ మండల విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - మక్కువ : శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో మండలంలో విద్యార్థులు ప్రతిభ చాటారు. మండలంలోని ములక్కాయ వలస ఆదర్శ పాఠశాలలో ప్రథమ సంవత్సరం పరీక్షలకు 85 మంది విద్యార్థులు హాజరు కాగా 83 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగంలో బి. అశ్విని 470 మార్కులుకు గాను 435 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఏ. దేవి ప్రియ 470 మార్కులకు గాను 423 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 52 మందివిద్యార్థులు హాజరు కాగా 52 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ లో సొంగలి. చూర్ణిత 977 మార్కులు సాధించి మండలం లో ప్రథమ స్థానంలో నిలిచింది. బైపీసీ విభాగంలో టీ. జ్ఞానేశ్వరి 980 మార్కులు సాధించింది . కాశీపట్నం కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 37మంది హాజరు కాగా 37 మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ విభాగంలో జి నందిని 425 మార్కు లు సాధించింది. ద్వితీయ సంవత్సరమ్ పరీక్షలకు 35 మంది హాజరు కాగా 35 మంది ఉతిర్నత సాధించారు. 970 మార్కులతో ఆర్. శాంతి కుమారి మండలంలో ద్వితీయస్థానంలో నిలిచింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం పరీక్షలకు 190 మంది హాజరు కాగా 165 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగంలో కే.శిరీష 422మా ర్కులు సాధించింది. బైపీసీ విభాగంలో సి హెచ్. సూర్యలక్ష్మి 4 23 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 150 మంది విద్యార్థులకు గాను 140 మంది ఉతీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగంలో ఎన్.రాజేష్ 907 మార్కులు సాధించాడు. బైపీసీ విభాగంలో ఎం. అరవింద 924 మార్కులు సాధించాడు

మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజారాణి ని మండల మహిళా ప్రజా ప్రతినిధులు వినతులు సమర్పించి విన్నవించారు. తరతరాలుగా మన్య ప్రాంతంలో త్రాగునీటి సమస్యతో పాటు రహదారి రవాణా సౌకర్యాలు లేక మారుమూల ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, గత ప్రభుత్వాలన్నీ మన్య ప్రాంతంపై చిన్నచూపు చూడడం వలన ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరాన ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మండలంలోని అన్ని పంచాయతీలకు త్రాగునీటి కల్పనతో పాటు రహదారి, రవాణా సౌకర్యాల మెరుగుకు తమ వంతు సహాయ, సహకారాలు అందించి ఈ ప్రాంతాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీ తనుజారాణిని మండల ప్రజా ప్రతినిధులు వినతుల రూపంలో కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షు రాలు దురియా పుష్పలత, వైస్ ఎంపీపీ గోపీనాయక శారద, ఎంపీటీసీలు దాసరి ధారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, జర్తా రూతు, పార్వతి, రాజులమ్మ, సోనీ, మచ్చమ్మ పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయాలకు ప్రతీక ఇటుకల పండుగ

మన్య ప్రాంతాల్లో కోలాహలంగా ప్రారంభమైన పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఇటుకల పండుగ గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహిస్తున్నారు. గిరిజన పల్లెల్లో ఇటుకల పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ పండుగను అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా వివిధ పేర్ల తో పిలుచుకుంటూ ఉండడం అందరికీ తెలిసిందే. ఎక్కువ ప్రాంతాల్లో ఈ పండుగను ఇటుకుల పండుగని, డోలీ (ఊయల) పండుగని పిలుచుకుంటూ ఉంటారు. ఈ పండుగలో అన్ని వయస్సుల వారు చిన్న, పెద్ద అనే బేధాలు లేకుండా భాగస్వాములై ఘనంగా జరుపుకునేందుకు ఆసక్తిని కనపరుచుతారు. గిరిజన జీవన విధానానికి, సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే ఈ పండుగ ను ప్రతీ ఏటా తెలుగువారి నూతన సంవత్సరమైన ఉగాది పర్వదినం తరువాత మన్య ప్రాంతంలో ఈ పండుగ ప్రారంభమవుతుందని ఇక్కడి వారు చెబుతున్నారు. ఇటుకల పండుగ అనేది కేవలం పండగలా కాకుండా జీవనశైలికి, ఐకమత్యమును, ప్రకృతి ఆధారిత జీవనాన్ని ప్రతిబింబించే ఒక వేడుకగా (పండుగల) గిరిజనులు దీన్ని ఆచరిస్తారు. పురుషులు, మహిళల కోసం వెదురు కర్రలతో ఉయ్యాలను తయారు చేస్తారు. ఆ ఉయ్యాలలో, మహిళలు ఊగుతూ ఆనందంగా ఈ వేడుకను ఆస్వాదిస్తారు. అనంతరం గ్రామంలోని ప్రతి కుటుంబంలో నుంచి పురుషులు అడవికి వేటకు బయలుదేరి వెళ్లాలని ఆచారంగా భావిస్తూ ఉంటారు. ఈ క్రమంలో మహిళలు గ్రామంలోనే ఉంటూ, గ్రామ సమీపంలోని రహదారి పైకి వచ్చి ఇటుకల పండుగలో భాగమైన తాచేరు వసూలు చేసేందుకు రహదారి కి అడ్డంగా చెక్ పోస్టుల మాదిరిగా, కర్రను గాని, తాడును గాని ఏర్పాటు చేస్తారు. అలాగే పాఠశాలకు వెళ్లే పిల్లలు మొదలుకొని పండు ముదిసలి వరకు అందరూ అక్కడకు చేరుకుంటారు. ఇదే క్రమంలో పూలు, కుంకుమ, బియ్యం ను పళ్లెం లో ఏర్పాటు చేసుకుంటారు. రహదారికి అడ్డంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వచ్చి పోయే వాహనాలను ఆపుతూ తాచేరు వసూలు చేసే కార్యక్రమంలో మహిళలందరూ నిమగ్నమై ఉంటారు. ఈ క్రమంలో వాహనదారులు వారికి తోచినంత నగదును పళ్లెంలో వేయడం జరుగుతుంది. ఈ మేరకు వాహనాలకు కుంకుమ బొట్టు పెట్టి వాహనానికి పువ్వులు అమర్చుతారు. తాచేరు వసూలు చేసే క్రమంలో నగదు ఇవ్వక పోయి, పారిపోయేందుకు ప్రయత్నించిన వారిపై ముందుగా అమర్చుకున్న రంగు కలిపిన మంచినీళ్లను, గ్లాసు, చెంబుల సహాయంతో వారిపై స్నేహ పూర్వకంగా చల్లుతుంటారు. రోడ్డు మార్గంలో వచ్చే పోయే వాహనాల్లో అధికారులైన, ప్రజాప్రతినిధులైన, అలాగే ఎంతటి గొప్పవారైనా వారి వాహనములు ఆపవలసిందే. అదే క్రమంలో తాచేరు కూడా కచ్చితంగా ఇచ్చి తీరవలసిందే. పురుషులు వేటకు వెళ్లి అడవులలో లభించిన జంతువులను వేటాడి, సాయంత్రం నకు గ్రామానికి చేరుకుంటారు. జంతువులను వేటాడి తీసుకువచ్చేంత వరకు పురుషులను గ్రామంలోనికి ఆహ్వానించరు. దీనిని గమనించిన పురుషులు ఎంత దూరమైనా వేటకు వెళ్లి వేటాడిన జంతువులను (చిన్నదైనా, పెద్దదైన) గ్రామానికి తీసుకొని వస్తారు. ఈ వేటకు గ్రామంలోని పురుషులందరూ (చిన్నపిల్లలు, ముసలి వాళ్లు మినహా) ఈ వేటలో తప్పనిసరిగా పాల్గొనవలసిందే. ఈ క్రమంలో జంతువును వేటాడడంతో పురుషులలో ఉన్న, ధైర్య సాహసాలను మెచ్చి, ఎదురుగా వెళ్లి, మహిళలు వారికి సాదర స్వాగతం పలుకుతారు. అనంతరం వారు వేటాడి తీసుకువచ్చిన జంతువును మహిళలకు చూపించి పురుషులు తమలో ఉన్న శౌర్యాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు. ఈ క్రమంలో వేటాడి తీసుకువచ్చిన జంతువును (చిన్నదైనా, పెద్దదైనా) గ్రామంలోని అన్ని కుటుంబాల వారు సమానంగా పంచుకోవడంతో పాటు మహిళలు వసూలు చేసిన తాచేరు (నగదు) తో వంటలు వండుకొని, పిల్లాపాపలతో అందరూ సహా పంక్తి భోజనములు ఆరగిస్తారు. పండగ చివర రోజున పసుపు, కుంకుమలతో గ్రామ దేవతలకు పూజలు నిర్వహిస్తూ ఉంటారు. గ్రామంలోని అన్ని గృహాల నుండి (ఇంటింటా) విత్తనాలను సేకరించి, గ్రామ దేవతలకు కొంత సమర్పించి ఆశీర్వాదం పొందుతూ ఉంటారు. మిగిలిన కొన్ని విత్తనాలను వ్యవసాయంలో వాడుకునేందుకు గ్రామస్తులందరూ ఉపయోగించుకుంటారు.ఇలా చేయడం వలన ఆ ఏడాది తమ గ్రామంలో పంటలు బాగా పండుతాయని వారి ప్రగాఢ విశ్వాసం. అంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ ఇటుకుల పండుగకు ఏజెన్సీలోని అన్ని గ్రామాలలో దశలవారీగా వారం పాటు నిర్వహించనున్నారు. వ్యవసాయ పనిముట్లను శుభ్రం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించడం తో పాటు, సాంప్రదాయ నృత్యాలతో గిరిజనులు ఆడి, పాడి ఆనందంగా గడుపుతారు.

సంక్షేమ పథకాలు తెలియజేసేందుకు 'పల్లెకి పోదాం'

విశాలాంధ్ర - కొయ్యూరు : ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలిపేందుకే పల్లెకి పోదాం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం మండలంలో అంతాడ పంచాయతీ గంప రాయి, ఎద్దు మామిడి, సింగధార, అల్లూరి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు ఆధ్వర్యంలో పర్యటించారు ఈ సందర్భంగా ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు దృష్టికి ఆయా గ్రామాల ప్రజలు వివిధ సమస్యలను తీసుకువెళ్లారు. కేంద్ర ప్రభుత్వం పివిటిజలకు అందిస్తున్న జన్మన్ హౌసింగ్ గురించి పూర్తిస్థాయిలో వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రధానంగా ఉన్న పాఠశాల భవనం అంగన్వాడి స్కూల్ రోడ్డు సమస్యతోపాటు, అంతాడ నుండి రంపులు వరకు ఎనిమిది కిలోమీటర్ల రహదారి సౌకర్యం లేనందున ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. వీటన్నిటిపై సానుకూలంగా స్పందించి కృష్ణారావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ రాష్ట్ర కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో. మండల ప్రధాన కార్యదర్శి సిగ్గే సన్యాసిరావు కార్యదర్శి వరుణ్ రాజు జిల్లా ఉపాధ్యక్షులు వేముల చంద్రావు అన్నపూర్ణ జీకే విధి మండల ప్రధాన కార్యదర్శి అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయితీలో పాడేరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు 13 వ వార్డులో గల కొంగపాకలు, డి.కొత్తూరు, ములసలవీధి, కమ్మరితోట, చీడిగుంట గ్రామాలలో తెదేపా సభ్యత్వ కార్డులను అందజేసినట్టు తెదేపా కార్యకర్త కిల్లో ధర్మారావు స్థానిక విలేకరులకు తెలిపారు. అలాగే దారకొండ పంచాయితీలో మొత్తం 544 సభ్యత్వాలు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పొత్తురు రాంబాబు శంఖం చిన్నబ్బాయి పాల్గొన్నారు.